Regd. No. H 18 | విడిప్రతి 30 పైసలు | శుక్రవారం 16-11-73

'ఆల్‌విటాల్'

నరములు పటుత్వము, రక్తవృద్ధి
వీర్యశక్తి కలిగించి నూతనతేజస్సు
పొసంగును.
220 మి. లీ. రూ 6-90 లు
450 మి. లీ. రూ 10-90 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి కేటలాగు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 44

For the best coaching
&
Real Teaching in
10th Class, Matric &
Intermediate Classes
Join in
**Ravi Tutorials**
Mutharaju Gopalrao Street:
Trunk Road - Nellore.

# బ్రహ్మానందరెడ్డిగారిని కేంద్రనాయకత్వంకై కేయివరం కోరిందా?

( మా హైదరాబాదు విలేఖరి )

ఇప్పటి అంచనాల ప్రకారం వచ్చేవారం ప్రారంభానికి నాయకత్వం సమస్య పరిష్కారం కావచ్చు అనే ఆశాభావం రాజకీయ వర్గాలలో వ్యక్తమౌతూంది. గత వారంలో కనపడని శుభపరిణామం ఇది.

లోక్‌సభ ప్రారంభానికి ముందే కేంద్ర మంత్రివర్గంలో బ్రహ్మానందరెడ్డిగారి పదవి స్వీకారం జరుగుతుందని ఆశించినా, అది జరగకపోవడానికి కారణం అనూహ్యమయింది. ఆ కారణంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో అనిశ్చిత ఏర్పడే ప్రమాద మేర్పడిందికూడా.

అందుకనే సోమవారంనాడు నాయకత్వం ఎన్నికకు పార్టీ సమావేశం జరగవచ్చుననే వార్త రాజకీయ వర్గాలు శుభ పరిణామంగానేపరిగణించాయి. పార్టీ సమావేశం తేదీ నిర్ణయమే నవంబరు ఆఖరు వరకు జరగక పోవచ్చుననుకున్నారు; మరి మంత్రివర్గ స్థాపన డిసెంబరు వరకు జరగదని భయపడ్డారుకూడా.

నాయకత్వం ఎన్నిక వరకూ అందరూ ఒక్కటే పంథాననుసరించారు. 'నేను కావాలి, లేదా ప్రధానమంత్రి నిర్ణయించాలి' అన్నారు. 'నాకు కావాల'న్నంత వరకు కేంద్ర నాయకులకు అభ్యంతరంలేదు; ప్రధానమంత్రి నిర్ణయించాలి అంటేనే ఇబ్బందులొచ్చిపడుతున్నది.

మునుపటి పంచసూత్ర పథకం విషయంలో ప్రధానమంత్రి నిర్ణయానికి కట్టుబడివుంటామన్న ఆంధ్ర నాయకులు ఎంతతొందరగా రంగుమార్చారో తెల్సినదే కదా! అందుకే కేంద్రనాయకులకు యీ వాగ్దానం పట్ల సందేహం వుండడంలో ఆశ్చర్యం ఏమిటి?



పోయిన ఆశలు చిగురించాయి!

ఏమయినా పార్టీ మీటింగుకు విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ వస్తాడనే కబురుమాత్రం సంతోషించాల్సినదే! ఎందుకంటే ఆయన కార్యదక్షుడు. తానొవ్వక ఇతరుల నొప్పించక కార్యసాధన చేసుకొనిరాగల ధన్యుడనే పేరుగలవాడు. కనుక నాయకత్వం ఎన్నికలో అందరిని మెప్పించగలడనే ఆశ ఉంది.

ఈ లోగా ఢిల్లీవెళ్ళిన నాయకులు తిరిగి రావాలికదా! పి.వి. తనకు అన్యాయం లేని పక్షంలో రాజారామ్ పేరును సూచిస్తాడని కొందరు అంటారు. ఈ నాటికీ పి.వి. యే కావలెనని ప్రజల ప్రచారం పనికట్టుకొనిచేసే వర్గం ఒకటి రాజధానిలో వుంది. గుర్రము ఎగురగలదని తెలిసికూడా దానిమీద పందాలు, పైపందాలుకాసేటువంటి మనస్తత్వంగల రాజకీయవాదులు ఈ నాడు రాజధానిలో పరువుగా ప్రత్యక్షమవుతారు. ఇందులో మాజీమంత్రులుకూడా ఉంటారు. అయినా నిస్సందేహంగా పి.వి.ని అభ్యర్థుల లిస్టులోనుండి వదిలేయవచ్చు.

పి.వి. రేపు బయల్దేరి ఢిల్లీ వెళ్తాడనగానే పార్టీనాయకత్వానికి రాజీనామా ఇప్పించడానికే ఆయనను పిలిచారు కేంద్రనాయకులు అన్నారు. అసలు రాజీనామా ఇచ్చాడన్నారుమరికొందరు. ఏమయినా నాలుగు రోజుల తర్వాతకూడా ఢిల్లీనుండి ఈ వార్త ధృవీకరణ కాలేదు. కాని జరగకతప్పనిదే! పార్టీ మీటింగుకు పిలవడం, రాజీనామా ప్రకటించడం ఒక్కసారిగా జరగవచ్చు. అంతవరకు మీనమేషాలు గుణిస్తూ కూర్చోక తప్పదు.

పి.వి. వెనకాలే ఆయన అనుచరులు రాజారామ్, మాణిక్‌రావు, జగన్నాథరావు మొదలయిన వారుకూడా హంగుకోసం ఢిల్లీ పరుగులెత్తారు. ఢిల్లీకి నేరుగా హైదరాబాదు నుండి టిక్కట్లు దొరక్కపోతే

—కొరవ 6 వ పేజీలో

# దాదాపు నిర్ణయమైన వెంగళ్రావుఅభ్యర్థిత్వం అడ్డం తిరిగింది!

(మా ప్రత్యేక విలేఖరి)

నాయకుడెవరైంది తేలడానికి ఇంకో పదిరోజులు ఓపికపట్టవలసి వచ్చేట్లుంది. ప్రధాని యు.పి.కి పోయింది; 19 తేది ఆమె జన్మదినం–రాజధానికి దూరంగా, ఏ నిర్జన వనాంతరసీమలలోనో ప్రశాంతంగా జరుపుకొంటుంది; ఇంతలోపల బ్రెజ్నేవ్ వస్తున్నారు. ఇవన్నీ పూర్తికానిదే నాయకత్వ నిర్ణయ అధ్యాయం పునః ప్రారంభం కాదు. అంటే పదిరోజుల తర్వాత వుంటుందనుకోవచ్చు.

నాయకత్వానికి ఒక్కో బొమ్మ తెరమీదకు రావడం, నిష్క్రమించడం జరుగుతున్నది. ఒకదశలో వెంగళరావు అనేది ఖాయమైపోయింది. దీక్షిత్, పంత్ వగైరా ముఖ్యులంతా ఆయన అభ్యర్థిత్వాన్నే సమర్థించారు. సమర్థించడంకాదు, ప్రతిపాదించారు. 14 తేది వెంగళరావు నాయకుడైపోయినట్లే అనుకున్నారు. కారణమేమో



'లేటెస్ట్'గా తెరమీదకెక్కిన బొమ్మ
శ్రీ చొక్కారావు

కాని, కథ అడ్డం తిరిగింది. తెరమీద కొత్త బొమ్మగా చొక్కారావు ఎక్కింది ఇదివాం:;

—కొరవ 6వ పేజీలో

మీరు విదేశములను చూడగోరుచున్నారా?

1974 ఫిబ్రవరి నెలలో మా రెండవదఫా

**సిలోన్ లేక శ్రీలంక యాత్ర**

( An Isle of Delight )

15 రోజుల యాత్ర | టిక్కెట్టు 1 కి రూ 575

(ప్యాసుపోర్టు, వీసా, రిజర్వుబ్యాంకు పర్మిటు, స్టీమరు, రైలు, బస్సు రెండుపూటల నెల్లూరు బ్రాహ్మణభోజనము లాడ్జింగ్ ఖర్చులతోసహా )

చూచు ప్రదేశములు

కొలంబో, కదరిగామ్, క్యాండి, న్యూరల్ ఎలియా, అనూరాధపురము, ట్రింకోమలై, జాఫ్నా, కన్‌కేసన్ తురాయి, నాగదీప్ మొదలగునవి.

నేడే మీ టిక్కెట్లు రిజర్వు చేసుకోండి.

పూర్తి వివరములకు

ప్రొ॥ ఎ. రాజసింహ,
శ్రీ రాజగోపాల్ ట్రావెల్ సర్వీసు
మూలపేట - నెల్లూరు.

1973 అక్టోబరునెలలో మొదటిబ్యాచ్‌తో బయలుదేరి అందరి ప్రశంసలుపొంది
విజయవంతముగా తిరిగివచ్చినాము.

## గూడూరు ఉపాధ్యాయుల భిక్షాటన



ఎవరు లేక బిడిపంతులన్నారు; మన గూడూరు మునిసిపల్ టీచర్లు 'బిచ్చమెత్తి బిడిపంతులు' అనిపించారు. దేశమంతా నెహ్రూ జన్మదినం జరుపుకొంటున్న సమయంలో, 14 తేది, ఐదునెలలుగా జీతాలురాని గూడూరు మునిసిపల్ టీచర్లు బజార్లోపడి 'భిక్షాటన' చేశారు. బిచ్చమెత్తవలసి వచ్చినందుకు సిగ్గుపడాల్సింది ఆ టీచర్లుకాదు; ఆ పరిస్థితిని కల్పించిన మన దౌర్భాగ్య ప్రభుత్వం! ఎం.ఎల్.ఏ.శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (చిత్రంలో మధ్యనవున్నారు) నాయకత్వానజరిగిన ఈ భిక్షాటనలో టీచర్లంతా పాల్గొన్నారు; గూడూరీయులు కొందరు సానుభూతిచూపి యథాశక్తి పైసలు ఇచ్చారు. చిత్రంలో రామకృష్ణయ్యకు కుడివైపున జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషను కార్యదర్శి శ్రీ కె. గాలయ్య, ఎడమవైపున పట్టణశాఖ కార్యదర్శి శ్రీ ఏ. శ్రీనివాసరావు ఉన్నారు. ఇకనైనా ఈ ప్రభుత్వానికి బుద్ధి వస్తుందా?

